RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 299 | గురువారం16 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**తప్పుడు కేసులు పెట్టి వేధించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ**

**చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత తనదేనని భరోసా**

**పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తించి ఉన్నత స్థానం కల్పిస్తామని వెల్లడి**



2

చంద్రగిరిలో చెవిలో పువ్వు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వారి అధినేత వైఎస్ జగనే నమ్మడం లేదని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. చెవిరెడ్డి చేతివాటం జగన్‌కు అర్థం కావడంతోనే ఆయన్ను పక్కనపెట్టారని ఆరోపించారు. మద్యంలో రూ.600 కోట్లు కొట్టేశాడని, దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్న అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించిందని లోకేశ్ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం తమ వెంట పడుతుంటారని, గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారని లోకేశ్ అభినందించారు.



## ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

**పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన**

**జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం**

**నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు**

**రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు**

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు.

2

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తాం - కేటీఆర్

**డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక**

**బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ**



నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు.

బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు.బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.



## ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనపై విజయ్ తీవ్ర వ్యతిరేకత**

**జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పెను శాపమన్న విజయ్**

**పార్లమెంటులో దక్షిణాది గొంతు బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరిక**

**కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన**



## బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం

**: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత గర్జన**

**పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా**

**అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య**

**రైతుల సమ్మతి లేకుండా ఒక్క ఎకరా భూమి కూడా తీసుకోవడానికి వీల్లేదన్న కవిత**

పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్‌డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
గురువారం
16 ఏప్రిల్ 2026

# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

ఇవాళ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన అనంతరం తొలిసారిగా చంద్రగిరి వచ్చిన లోకేశ్ కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు. తాము వారిలా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయబోమని, చట్టపరిధిలోనే దోషులకు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఇటీవల దేవాలయానికి వెళ్లిన భక్తులపై చెవిరెడ్డి మనుషులు చేసిన దాడిని ప్రస్తావిస్తూ, అటువంటి దుశ్చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు.తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత అని, వారి త్యాగాల వల్లే తాము అధికారంలోకి వచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ' యాప్ ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఇటీవల ఒక క్లస్టర్ ఇన్‌చార్జికి, మండల అధ్యక్షుడికి పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వివరించారు.చంద్రగిరితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని, చంద్రబాబు రాజకీయ జీవితం ఇక్కడి నుంచే ప్రారంభమైందని లోకేశ్ తెలిపారు. తన యువగళం పాదయాత్రకు కూడా ఇది టర్నింగ్ పాయింట్ అని పేర్కొన్నారు. చంద్రగిరికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తనదని, చిన్నచిన్న సమస్యలను పక్కనపెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళ్తున్నామని, 150 రోజుల్లో డీఎస్సీ పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

## ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ బిల్లును

# ఉపసంహరించుకోవాలి

పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లుపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ స్పందించారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

గురువారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో లోక్‌సభ స్థానాలను 543 నుంచి 850కి పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026ను కేంద్రం చర్చకు తీసుకురావచ్చని విజయ్ పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును స్వాగతిస్తున్నామని, అయితే దానికంటే ముందు డీలిమిటేషన్ బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

విజయ్ తన ప్రకటనలో వివరిస్తూ.. "జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను పునర్విభజిస్తే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంటులో గణనీయంగా తగ్గిపోతుంది. దీనికి విరుద్ధంగా, అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాల ప్రాబల్యం పెరుగుతుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల గొంతు బలహీనపడి, భాష, సంస్కృతి, రాష్ట్రాల హక్కులకు సంబంధించిన అంశాలపై తగినంత శ్రద్ధ లభించకపోవచ్చు" అని ఆందోళన వ్యక్తం చేశారు.

తమిళనాడు ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పార్లమెంటులో సరిగ్గా వినిపించని దుస్థితి ఏర్పడుతుందని, ఇది వివక్షాపూరిత చర్యేనని ఆయన అభివర్ణించారు.

ఈ సవరణ కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే కాకుండా, కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని విజయ్ హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి సరైన ప్రాజెక్టులు, నిధులు కేటాయించడం లేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనాభా ఆధారంగా సీట్లను, నిధులను పంపిణీ చేస్తే దక్షిణాది రాష్ట్రాలు మరింత ఆర్థికంగా నష్టపోతాయని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను పాటించిన రాష్ట్రాలను శిక్షించి, పాటించని రాష్ట్రాలకు బహుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తన ప్రతిపాదనను పునఃపరిశీలించి, ఈ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు.

## ఈ నెల 17న పెద్దపల్లిలో భారీ ఉద్యోగ మేళా నిర్వహణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష


పెద్దపల్లి జిల్లా



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17 ఏప్రిల్ 2026న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని,ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ (టాస్క్) రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కు అర్హులని, ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్, వార్క్స్ ఈవీ మోటార్స్), మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్, అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని, జిల్లాలోని అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని, మరిన్ని వివరాల కోసం పెద్దపల్లిలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యూరియా యాప్ కోసం మొబైల్ నెంబర్ అనుసంధాన కార్యక్రమం

రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేట గ్రామ రైతులకు తెలియజేయునది ఏమనగా రైతులు రైతు భరోసా మరియు ఫార్మర్ రిజిస్ట్రేషన్ లలో వేరు వేరు మొబైల్ నెంబర్లు కలిగిన రైతులు యూరియా యాప్ కోసం ఏ నంబర్ అయితే ఉపయోగించాలని అనుకుంటున్నారో ఆ మొబైల్ నెంబర్ ను ఇప్పుడే ఎంచుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ తెలిపారు.అవసరమైన రైతులు మీయొక్క పట్టా పాస్ బుక్కు తీసుకొని రామాయంపేట మండల వ్యవసాయ కార్యాలయానికి వచ్చి యూరియా యాప్ కోసం మీ యొక్క మొబైల్ నెంబరును అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు.యూరియా యాప్ మొబైల్ నెంబర్ అనుసంధానం కోసం చివరి తేదీ ఈ నెల ఏప్రిల్ 20 వరకు మాత్రమేనని తెలిపారు.ఒకవేళ ఇప్పుడు ఫోన్ నెంబర్ ను అనుసంధానం చేయకపోతే మీరు యూరియా పొందడం జరగదని అయన తెలియపరచారు.



## నేడు రామాయంపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు గురువారం ఉదయం 9 గంటలకు మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు,రైతు సంఘాల నాయకులు హాజరవుతారని మండల ఎంపీడీవో శాజీలొద్దీన్ తెలిపారు.మండల స్థాయిలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నూతన రేషన్ కార్డుల పంపిణీ సన్న బియ్యం పంపిణీ గృహలక్ష్మి మహాలక్ష్మి ఇందిరా మహిళా శక్తి పథకం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సన్న వడ్ల బోనస్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరంగా చర్చించనున్నారు.ప్రజల సమస్యలకు త్వరగా పరిష్కారాలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గ్రామాల ప్రజలకు చేరేలా చేయడంపై దృష్టి సారించనున్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమమును మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశం అధికారులతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియపరచారు.



## అక్కన్నపేటలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

రామాయంపేట ( మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అగ్నిమాపక దళ వారోత్సవాల్లో భాగంగా బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక అసిస్టెంట్ లీడింగ్ ఫైర్ మెన్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైలులో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రయాణికులు నిషేధిత వస్తువులు పెట్రోల్ గ్యాస్ సిలిండర్లు బాణాసంచా వంటి మండే వస్తువులను రైళ్లలో తీసుకువెళ్లకూడదని తెలిపారు.రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సిగరెట్లు బీడీలు కాల్చడం చాలా ప్రమాదమని పేర్కొన్నారు.అప్పుడప్పుడు రైలులో రైల్వే అధికారులు అగ్నిప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.అగ్ని ప్రమాదాల పట్ల ప్రయాణికులు జాగ్రత్తగా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుగా పనిచేసిన శ్రీహరి ఏమైనా ఉగ్రవాదా?: సజ్జల

వైసీపీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టును ఆ పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు అండ్ కో చెప్పినట్లుగా నడుచుకుంటోందని విమర్శించారు.పూడి శ్రీహరి అరెస్ట్ తీరుపై సజ్జల పలు ప్రశ్నలు సంధించారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా, సివిల్ డ్రెస్సులో వచ్చి అక్రమంగా నిర్బంధించడం ఏంటని పోలీసులను నిలదీశారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన శ్రీహరి ఏమైనా ఉగ్రవాదా? అని ప్రశ్నించిన ఆయన, కనీసం ఎఫ్ఐఆర్ కాపీలు కూడా ఇవ్వకుండా పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరిస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టుపై డీజీపీ తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అక్రమ కేసులకు, అరెస్టులకు వైసీపీ భయపడదని సజ్జల స్పష్టం చేశారు. ఈ విషయంలో చట్టపరంగా పోరాటం చేస్తామని చెబుతూనే, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై భవిష్యత్తులో కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. "అందరినీ గుర్తు పెట్టుకుంటాం.. ఎవరూ తప్పించుకోలేరు" అంటూ పోలీసులను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన ఘోర ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిలెటిన్ స్టిక్స్, గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేసిందని అన్నారు.ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగన్... గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని, పేలుడు ధాటికి ఇళ్లు కూడా ధ్వంసమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పేలుడు పదార్థాల నిల్వపై ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి, తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు.ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు..

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు.రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు.రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు.ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
గురువారం
16 ఏప్రిల్ 2026

# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యలపై ప్రతిపక్ష ధ్వజం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడిన తీరు హోదాకు తగిన విధంగా లేదని విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతతో వ్యవహరించాల్సిన చోట వ్యక్తిగత విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. గతంలో నుండి కూడా ఇదే విధమైన భాషను ఉపయోగిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. ఫార్మాసిటీ భూసేకరణలో రైతులకు నష్టం జరిగిందని ఆరోపిస్తూ, పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని విమర్శించారు. తమ పార్టీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.
ప్రతిపక్షంగా ప్రభుత్వ పనులపై ప్రశ్నించడం తమ హక్కు అని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ అభివృద్ధి పనులకు గత ప్రభుత్వ కాలంలోనే నిధులు మంజూరయ్యాయని,



వాటిని ఇప్పుడు తమ కృషిగా చెప్పుకోవడం సరైంది కాదన్నారు. చెరువు అభివృద్ధి సహా పలు పనులకు ముందుగానే నిధులు విడుదలైన విషయాన్ని గుర్తు చేస్తూ, నిజంగా కొత్తగా చేసిన పనులు ఉంటే ఆధారాలతో వివరించాలని సవాలు విసిరారు. అలాగే భూముల వ్యవహారాలు, ప్రభుత్వ భూముల వినియోగంపై లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా పారదర్శకత ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షం ప్రశ్నిస్తే అసభ్యకరంగా స్పందించడం సరికాదన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, చీరాల రమేష్, జెర్కోని రాజు, నిట్టు జగదీష్, పాత్య భాష, క్యామ శంకర్, మంద సురేష్, ఏనుగు భరత్ రెడ్డి ప్రవీణ్ "బొట్టు" టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎల్బీనగర్ పరిధిలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత.



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్
ఎల్బీనగరపీసీసీ అధికార ప్రతినిధి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి గారి సూచన మేరకు ఈరోజు ఎల్బ నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలో శ్రీనివాస కాలనీ నందు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలం తనిఖీలు చేసి పట్టుకోవడం జరిగింది. ఈ విషయాన్ని వెంటనే టీపీసీసీ అధికార ప్రతినిధి దర్పల్లి రాజశేఖర్ రెడ్డి గారికి తనిఖీలు చేసి బియ్యం వున్నాయ్ అని తెలపగా వారు సంబంధిత సివిల్ సప్లై శాఖ అధికారులకు,పోలీస్ అధికారులకు తెలియజేసారు అనంతరం సంఘటనా స్థలానికి అధికారులు చేరుకొని సీజ్ చేయడం జరిగింది.ప్రజా ప్రభుత్వం శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ సన్నబియ్యం పొందాలనే లక్ష్యంతో వేలాది కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సరఫరా జరుగుతున్న సమయంలో, కొంతమంది రేషన్ డీలర్లు డబ్బు కోసం ఆశపడి ఈ విధంగా అక్రమంగా బియ్యం అమ్మడం చాలా బాధాకరం. పేద ప్రజల హక్కులను దోచుకుంటున్న ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మళ్లీ ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలియజేస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్, మనోజ్,యస్వంత్,జూపల్లి ప్రవీణ్, గోవర్ధన్, శివ గౌడ్, గౌస్, రాజు, బాలరాజ్,శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన వాహనాల పర్మినెంట్ రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్
వాహన ప్రయోగం ఫలించలేదా..!
సాఫ్ట్ వేర్ లో లోపాలు ఉన్నాయా..!?
ఉద్యోగులకు అవగాహన కల్పించడంలో సమస్యనా..?
రిజిస్ట్రేషన్ల పరిస్థితిపై రవాణాశాఖ ఏం ఆలోచిస్తోంది..!?
తెలంగాణ వ్యాప్తంగా నిలిచిపోయిన వాహనాల పర్మినెంట్ రిజిస్ట్రేషన్లు..!
హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్,ప్రతినిధి,దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి
గత ఇరవైరోజులుగా జనరేట్ కాని కొత్త రిజిస్ట్రేషన్ నెంబర్లు..!
షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్లు అంటూ ప్రచారం చేసిన రవాణా శాఖ..!
"వాహన్" పోర్టల్ సాఫ్ట్ వేర్ తో తంటాలు..!
ముందుకు సాగని అప్లికేషన్ల ప్రక్రియ..!
సమాదానం చెప్పలేక పోతున్న వాహన షోరూమ్ ల సిబ్బంది..!
రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు..!
టోల్ ప్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే నో రెస్పాన్స్..,!
రవాణా శాఖ అధికారులను అడిగితే మాకు తెలియదంటూ చేతులు ఎత్తేస్తున్న వైనం..!
వాహన్ పోర్ట్ సాఫ్ట్ వేర్ లో మాకు అవగాహన లేదంటూ చేతులు దిలుపుకుంటున్న అధికారులు..!
స్పెషల్ నెంబర్ కోసం ఒకటికి రెండుసార్లు డబ్బులు కట్టిన వాహనదారులు..! డబ్బులు కట్టినా.. కోరుకున్న నెంబర్ కేటాయింపు కావడం లేదని.. అదేమని అడిగితే.. టైమ్ పడుతుంది అని రవాణా అధికారులు దాటవేస్తున్నారని వాపోతున్న కస్టమర్లు..! రిఫండ్ చేయాలని అడిగితే.. అది మా చేతుల్లో లేదని.. మీ సేవకు వెళ్లాలంటూ తప్పించుకుంటున్న అధికారులు..!మీ సేవా టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే నో రెస్పాన్స్..!
ఇటు పర్మినెంట్ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి.. అటు స్పెషల్ నంబర్ల అలాట్మెంట్ ఆగిపోయి ఇబ్బంది పడుతున్న కొత్త వాహనాల కొనుగోలుదారులు..!
వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్...!

# రోడ్డు ప్రమాదంలో ఖమ్మం మాజీ సీసిసి అధ్యక్షులు మహ్మాద్ జావిద్ మృతి..

## ఖమ్మం నుంచి హైదరాబాద్ స్వంత వాహనంలో వస్తుండగా ప్రమాదం..

ఖమ్మం హైదరాబాద్ మార్గమధ్యంలో పిల్లలమర్రి వద్ద డివైడర్ ను ఢీ కొనడంతో ప్రమాదం...
ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యువాత పడ్డ జావిద్..



సంతాపం...జావిద్ మరణ వార్త తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి గురైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...నిన్న ఖమ్మంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయనను సన్మానించాము.. చాలా మంచి క్రమశిక్షణ గల నాయకులు అని గుర్తు చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్...జావిద్ మరణ వార్త తెలియగానే ఖమ్మం జిల్లా నాయకులకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్న మహేష్ కుమార్ గౌడ్..జావిద్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..జావిద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన మహేష్ కుమార్ గౌడ్...!

# ప్రపంచానికి తెలంగాణ ప్రకృతి అందాలు, పులిగుండాల ఎకో టూరిజానికి శ్రీకారం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట పరిధిలోని పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టను బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా జంగిల్ సఫారీ, బోటింగ్ కార్యక్రమాలను ప్రారంభించి ప్రకృతి సోయగాలను ఆస్వాదించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని అపురూపమైన ప్రకృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పులిగుండాలను రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పర్యాటకుల రాకపోకలకు సౌకర్యంగా ఇక్కడికి వెళ్లే రహదారిని త్వరలోనే డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి అనుమతులు మంజూరు చేస్తామని ప్రకటించారు.




కనకగిరి కొండల అభివృద్ధికి తక్షణమే కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
స్థానిక ఎమ్మెల్యే విన్నపం మేరకు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుంచి పులిగుండాలకు నీటిని మళ్లించే అవకాశాలపై అధ్యయనం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా వేసవికాలంలో కూడా ఈ ప్రాంతం నీటితో నిండుగా ఉండి పర్యాటకులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.



ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పీసీసీఎఫ్ సువర్ణ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతి నిధి )
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు మూడవ రోజు చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే భాగంగా మద్దిరాల మండల కేంద్రంలో సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులతో మానవహారం నిర్వహించి రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే..ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల రహదారి వినియోగం పట్ల పాటించాల్సిన జాగ్రత్తల పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అంశాల పట్ల వివరించడం జరిగింది. మానవ తప్పిదాల వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్సై తెలిపారు. నేటి బాలలు రేపటి పౌరులు రోడ్డు ప్రమాదాలు సంభవించి ఏ ఒక్క యువత అర్ధంతరంగా మరణించకూడదు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకు వచ్చేటప్పుడు తప్పకుండా ద్విచక్ర వాహనంపై ఉన్నవారు హెల్మెట్స్ ధరించాలి. కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. హెల్మెట్ వినియోగము సీట్ బెల్ట్ వినియోగం గురించి పిల్లలు తల్లిదండ్రులకు వివరించాలి అని తెలిపారు.
పిల్లలకు వాహనాలుఇవ్వకూడదని, యువత త్రిబుల్ రైడింగ్ బైక్
రేసింగ్లాంటిదినిర్వహించకూడదని తెలిపారు. రహదారి వినియోగంలో విద్యార్థులు యువత తప్పక నియమాలు పాటించాలని జిబ్రా క్రాసింగ్లు వైట్ లైన్స్ ఉన్నవని రోడ్లు దాటాలని కోరారు.



# ఇబ్రహీంపట్నం గీతాంజలి జూనియర్ కళాశాలలో అంబేద్కర్, పూలే జయంతి వేడుకలు

## -ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు గీతాంజలి కళాశాలలో సన్మానం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-
ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని గీతాంజలి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ, అంబేద్కర్, పూలే సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు, విద్యా విస్తరణకు చేసిన సేవలను స్మరించారు. విద్య ద్వారానే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధించి గౌరవప్రదమైన స్థానం పొందగలవని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సన్మానించారు. ద్వితీయ సంవత్సరంలో యంజాల లహరిశ్రీ 983 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, బొడ్డు అశ్విని 981 మార్కులతో రెండో స్థానాన్ని సాధించారు. ప్రథమ సంవత్సరంలో రమావత్ శిరీష, ఇస్లావత్ పావని ఇద్దరూ 481 మార్కులతో ముందంజలో నిలిచారు. కొత్త మధుప్రియ 477 మార్కులతో తదుపరి స్థానం సాధించింది. అలాగే 450కి పైగా మార్కులు సాధించిన సుమారు 60 మంది, 400కు పైగా మార్కులు పొందిన 120 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. కళాశాల స్థాపన గురించి మాట్లాడుతూ, ఒకేషనల్ కోర్సులు ప్రాముఖ్యత కోల్పోతున్న సమయంలో 2012లో ఈ విద్యాసంస్థను ప్రారంభించి సాంకేతిక విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు చేరవేసినట్లు చెప్పారు. ఈ విధంగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో, ముఖ్యంగా వెటర్నరీ అసిస్టెంట్, జూనియర్ లైన్‌మెన్, మెడికల్ ల్యాబ్ సిబ్బంది, నర్సింగ్, పోలీస్ కానిస్టేబుల్, గ్రూప్-2 వంటి పోస్టుల్లో స్థానం సంపాదించడం గర్వకారణమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సాధారణ కుటుంబాల విద్యార్థులకు కూడా నాణ్యమైన బోధన అందిస్తూ, కార్పొరేట్ స్థాయి ఫలితాలను సాధించడంలో కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.



# మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం న్యాయ పోరాటం

## -విశ్వహిందూ పరిషత్ నేత పగడాకుల బాలస్వామి

హైదరాబాద్, ఏప్రిల్ 15: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ నేత పగుడాకుల బాలస్వామి అన్నారు. హిందూ ధర్మం లో వివక్షను ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్లు అమలు కావాలని, హిందూ ధర్మాన్ని వీడి క్రైస్తవ మతం ఆచరిస్తున్న వ్యక్తులకు రిజర్వేషన్ పొందే అర్హత లేదని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని డాక్టర్ అంబేద్కర్ స్పష్టం చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుతం చాలామంది దళితులు సర్టిఫికెట్ లో హిందూ మతాన్ని చూపిస్తూ.. నిత్యజీవితంలో క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలస్వామి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సామాజికంగా అసమానతలు ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ.. సర్టిఫికెట్ కోసమే హిందూ ధర్మం కావాలి.. విద్య, ఉద్యోగం,వ్యాపారం, రాజకీయం తోపాటు పలు ప్రభుత్వ ఫలాలు పొందడం కోసం ఎస్సీ సర్టిఫికెట్ కావాలి అనుకోవడం అత్యంత కుట్రపూరిత చర్య అని విమర్శించారు. మతం మారిన తర్వాత ఎస్సి సర్టిఫికెట్ ఉపయోగిస్తూ పొందుతున్న ఫలాలు అన్ని కూడా రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ చర్య వల్ల నిజమైన దళితులకు (లబ్ధిదారులకు) తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అన్ని మండలాల ఎమ్మార్వోలు స్పందించి, ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలస్వామి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సబ్సిడీ ఫలాలు కూడా హిందూ మతం వీడిన క్రైస్తవులు పొందుతున్నారని, ఇది పట్టపగలు చేసే దోపిడీ అని దుయ్యబట్టారు. విద్యా, ఉద్యోగం, రాజకీయాలలో కూడా నిజమైన ఎస్సీ లబ్ధిదారుల పొట్ట కొట్టి, వారి నోటికాడి ముద్దను లాక్కొని మతం మారిన క్రైస్తవులు ఎంజాయ్ చేయడం ద్రోహం అన్నారు. ఈ విషయంపై భారీ స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. మన చుట్టుపక్కల ఇంతటి వారైనా సరే హిందూ సర్టిఫికెట్ పొంది, ప్రభుత్వపరంగా ఫలాలు అనుభవిస్తున్న వ్యక్తులు మతం మారినట్లు తెలిస్తే , వెంబడే ఆయా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ విధమైన న్యాయపోరాటంతోనే నిజమైన లబ్ధిదారులకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు. కొంతమంది దళిత నాయకులుగా చెప్పుకుంటున్నటువంటి వ్యక్తులు మతం మారి, తిరిగి రాజ్యాంగాన్ని, అంబేద్కర్ గారిని ప్రశ్నించే స్థాయికి ఎదిగారని దుయ్యబట్టారు. అది ముమ్మాటికి ద్రోహం అన్నారు. మతం మారిన వారు క్రైస్తవులుగా చలామణి అవుతున్నటువంటి వారు సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నిస్తూ పోరాటం చేస్తామనడం అంబేద్కర్ గారి పైనే, అంబేద్కర్ ఆశయాలపైనే ఎదురు దాడి చేసినట్లు అని బాలస్వామి తెలిపారు. రిజర్వేషన్లు పొందుతూ మతం మారిన వ్యక్తులు అంబేద్కర్ గారి ఆశయాలను ప్రశ్నించే స్థాయికి ఎదగడం విడ్డూరమన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలి కానీ, వాటిని వక్రీకరించే వ్యవహారం చేయడం దుర్మార్గమన్నారు.

హిందూ, బౌద్ధ, సిక్కు మతాలలో మాత్రమే సామాజిక అసమానతలు, వివక్ష ఉన్నదని, కాబట్టి ఆయా మతాల వారికి మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయి అని బాలస్వామి చెప్పారు. ఈ విషయంలో గ్రామీణ స్థాయి నుంచి మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఒకవేళ హిందూ ధర్మం నచ్చకపోయినట్లయితే స్వచ్ఛందంగా హిందుత్వంలోని సర్టిఫికెట్ వీడి, బీసీ సర్టిఫికెట్ పొంది క్రైస్తవ మతం ఆచరించుకోవడంలో ఎవరికి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు.

బీసీలు, ఓసీలు, ఎస్టీలు కూడా హిందుత్వాన్ని వీడి సర్టిఫికెట్ ఆధారంగా లబ్ధి పొందుతున్నారని, అది కూడా ద్రోహం అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం



అందిస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ స్కీం కూడా వీడాలన్నారు. తమకు హిందూ జీవన విధానం నచ్చకపోతే వెంటనే ఆ సర్టిఫికెట్లు కూడా రద్దు చేసుకొని, నచ్చిన మతాన్ని స్వీకరించుకోవచ్చు. కానీ హిందూమతం ఆధారంగా సర్టిఫికెట్ పొంది ప్రభుత్వ ఫలాలు అనుభవిస్తామంటే అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు కోసం ఆయా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాలస్వామి సూచించారు. చదువుకున్న ప్రతి ఒక్కరిని అవగాహన పరిచి, అక్రమ ఫలాలు అనుభవిస్తున్న వారి భరతం పట్టడం కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. రిజర్వేషన్లలో రాజకీయ పదవులు అనుభవిస్తున్న నాయకులు వారి ఒరిజినల్ మతం ఏమిటో, ఆచరిస్తున్న జీవన విధానం ఏదో ప్రజలకు స్పష్టం చేయాలని విశ్వహిందూ పరిషత్

తెలంగాణ రాష్ట్రం ధర్మచార్య సంపర్క ప్రముక్ పగుడాకుల బాలస్వామి నిలదీశారు.



# చంద్రాయనగుట్ట కుమ్మరి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూ చంద్రాయన గుట్ట.

కుమ్మరివాడి చాంద్రాయణగుట్ట కుమ్మరి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా ఆర్. ప్రభు, ప్రధాన కార్యదర్శిగా ఆర్. భరత్ కుమార్, మరియు కోశాధికారిగా ఆర్. శ్రీనివాస్ రావు ఘన విజయం సాధించారు.కాగా, నేడు (ఆదివారం) పాత కార్యవర్గం నుండి నూతన కార్యవర్గానికి బాధ్యతల అప్పగింత కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఉద్దేశించి సంఘం నాయకులు ఎన్. సూర్యారావు, కె. వినోద్, ఆర్. ఆనంద్ పట్వారీ, మరియు ఆర్. భాను ప్రకాష్ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం కుమ్మరి కులస్థుల సంక్షేమం కోసం, సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో కర్నె అరవింద్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు

## -అరవింద్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు..

## కుటుంబానికి అండగా ఉంటామని హామీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15


ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సోదరుడి కుమారుడు, యువ నాయకుడు కర్నె అరవింద్ ఆకస్మిక గుండెపోటుతో మరణించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని అరవింద్ నివాసానికి చేరుకున్న వారు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కర్నె ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు ఈ అకస్మిక విషాదం పట్ల తమ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అరవింద్ చురుకైన నాయకుడిగా, మంచి వ్యక్తిగా పార్టీకి సేవలు అందించాడని గుర్తు చేసుకున్నారు. అతని మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) జర్కోని రాజు, సహా పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని అరవింద్‌కు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అండగా నిలుస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అరవింద్ సేవలను స్మరించుకున్నారు

# తీవ్ర ఎండలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డి ఎం హెచ్ ఓ కె. లలితా దేవి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-

రాష్ట్రంలో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. లలితా దేవి తెలిపారు. పెరుగుతున్న ఎండల ప్రభావంతో హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

వేడి నుంచి రక్షణ కోసం మజ్జిగ, కొబ్బరినీరు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలు తరచుగా తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, తలపాగా, సన్ గ్లాసెస్ వినియోగించాలని తెలిపారు. లేత రంగు, సడలైన పత్తి దుస్తులు ధరించడం మంచిదని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రమైన, తాజా ఆహారం తీసుకోవడం అవసరమని తెలిపారు.

ఎండలో ఎక్కువసేపు తిరగడం, కఠినమైన శారీరక శ్రమ చేయడం మానుకోవాలని హెచ్చరించారు. మద్యపానం, కార్బోనేటెడ్ పానీయాలు, అధికంగా టీ, కాఫీ తీసుకోవడం తగ్గించాలని, నూనె పదార్థాలు, మసాలా ఆహారం పరిమితంగా తీసుకోవాలని సూచించారు.

హార్ట్ స్ట్రోక్ లక్షణాలుగా అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వికారం, వాంతులు, చర్మం ఎర్రగా పొడిగా మారడం, తీవ్రమైన అలసట, గందరగోళం, స్పృహ కోల్పోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని వివరించారు.

అత్యవసర పరిస్థితుల్లో బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, శరీరాన్ని చల్లటి నీటితో తడపాలని సూచించారు. పరిస్థితి విషమిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలను వినియోగించాలని తెలిపారు.

ప్రజలందరూ పై సూచనలను పాటించి తీవ్ర ఎండల ప్రభావం నుంచి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

# మండల స్థాయి సభలను విజయవంతంగా నిర్వహించాలి:

## -కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-

రంగారెడ్డి జిల్లా: ఏప్రిల్ 16 నుండి నిర్వహించనున్న మండల స్థాయి సభలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16న రాష్ట్రవ్యాప్తంగా మండల, వార్డు స్థాయి సభలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాలలు, మండల కార్యాలయాలు లేదా అనువైన బహిరంగ ప్రదేశాల్లో ఉదయం 10 గంటలకు సభలను ప్రారంభించాలని పేర్కొన్నారు. ఈ సభల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడంతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు.

సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపి ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలన్నారు.

మండల స్థాయి సభల్లో తహశీల్దార్, ఎంపిడిఓలు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అలాగే ప్రదర్శన కోసం స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు, నీడ వంటి సదుపాయాలు కల్పించడంతో పాటు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి



సభ" అనే బ్యానర్‌ను ప్రదర్శించాలని సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఈ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సీపీఓ సౌమ్య, జిల్లా స్థాయి అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో, వృద్ధుడి ప్రాణాపాయం అధికారుల నిర్లక్ష్యం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15:-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరగూడ గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం మరోసారి ప్రమాదకర ఘటనకు దారితీసింది. గ్రామానికి చెందిన ఎన్ను జయపాల్ రెడ్డి (75) పై వీధి కుక్కలు దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



స్థానికుల వివరాల ప్రకారం, ఉదయం సమయంలో ఇంటి వద్ద ఉన్న జయపాల్ రెడ్డి పై ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేయడంతో ఆయన కిందపడిపోయి తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు స్పందించి ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయన పరిస్థితిని గమనించి ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కలు తరచూ గ్రామంలో తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు.ఈ ఘటనపై ఇప్పటికైనా అధికారులు స్పందించి, గ్రామంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఇంటర్మీడియట్ లో సత్తా చాటిన షిర్డీ సాయి విద్యార్థులు

## -జిల్లాలో ప్రసిద్ధి చెందిన మహిళా కళాశాల

**ఆలమూరు,**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రసిద్ధి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యాసంస్థల వారి ఈశ్వర విద్యాలయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఆ విద్యా సంస్థల చైర్మన్ ఉమారాణి బుధవారం కళాశాల పరీక్ష ఫలితాలను వివరించారు. హ్యూమానిటీ గ్రూపు విభాగం జూనియర్ హెచ్ఇసి లో వాడపాలెం గ్రామానికి చెందిన ఎస్.సూర్య పల్లవి 500 మార్కులకు గాను 494 మార్కులతో రాష్ట్రంలో రెండో ర్యాంకును సాధించింది.అలాగే జూనియర్ ఎంపీసీ విభాగంలో పలివెల గ్రామానికి చెందిన డి.లలిత శైలు 465/470 సాధించగా హాజరైన వందమంది జూనియర్ ఎంపీసీ విద్యార్థులలో 464 పైన మార్కులు ముగ్గురు సాధించగా 463 పైన ఆరుగురు, 462 పైన పదిమంది, 461 పైన 12, 460 పైన 17 మంది ఉండగా 400 పైన మార్కులు 77 మంది సాధించారు. మ్యాథ్స్ లో నూటికి నూరు మార్కులు సాధించిన వారు 21 మంది ఉండడం విశేషం. అలాగే ఫిజిక్స్ లో 85 కి 85 మార్కులు సాధించివారు 42 మంది ఉండగా కెమిస్ట్రీలో కూడా 42 మంది 85 మార్కులు సాధించారు. ఇక జూనియర్ బైపిసి లో టి. పూజిత (కొత్తపేట),తోరాటి సువర్ణ దేవి(చొప్పెల్ల)లకు 450/455 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో నర్సిపూడికి చెందిన ఎం. సీతా సంజన 989/1000 మార్కులు సాధించగా సీనియర్ బైపిసి విభాగంలో ఎం దుర్గా సుశీల 986/1000 మార్కులు సాధించారు.సీనియర్ హ్యూమానిటీ లో 978/1000 మార్కులు సాధించడం విశేషం. నూరు



శాతం ఉత్తీర్ణత సాధించిన ఈ కళాశాలలో సీనియర్ ఎంపిపి పరోక్షలకు ఎనభై మంది హాజరు కాగా 900 పైగా మార్కులు సాధించిన వారు 56 మంది ఉన్నారు.అలాగే సీనియర్ బైపిసిలో 17 మంది విద్యార్థులకు గాను 12 మంది 900 దాటి మార్కులు సాధించారు. ఇక హచ్ఇజి లో 15 మందికి 14 మంది 900 దాటి మార్కులు సాధించినట్లు ఉమారాణి తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందుకు విద్యాబోధన చేసిన అధ్యాపకులకు ఆమె అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**కోసిగి మండల,**
కోసిగిలోని ఏపీ మోడల్ స్కూల్,లోనూ ప్రభుత్వ జూనియర్ కళశాల,లోనూ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్లో ప్రతిభ కనపరిచి తమ సత్తా చాటారు.బుధవారం విడుదలైన ఫలితాల్లో కళశాలల వారిగా ఏపీ మోడల్ స్కూల్లో 59 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 59 మందిగానూ 52 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళశాల ప్రిన్సిపాల్ సుందర్ కుమార్ తెలిపారు. ఇందులో ఎంపీసీ పి. విజయ్ లక్ష్మీ 964/1000 మార్కులు, బైపీసీలో పి. రమాదేవి 930/1000 మార్కులు, సీఈసీలో జె.శారద 932/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ఇయర్లో ఎంపీసీలో యు.తేజ 431/470 మార్కులు, బైపీసీలో కె.నందిని, కె. ఆర్షియ తబ్బుమ 434/455 మార్కులు. సీఈసీలో కె. అరవింద్ 390/500 మార్కులు సాదించి ప్రథమ స్థానంలో నిలిచారు.కోసిగిలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ద్వితీయ సంవత్సరంలో 190విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 144 మంది ఉత్తీర్ణత సాధించి75.8శాతం. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 279 మందికి గానూ 116 మంది ఉత్తీర్ణత చెంది, 41.5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. ఇందులో బైపీసీలో ఎం.రమాదేవి 948/1000, ఎంపీసీ బి. అంజలి 943/1000, పి.జమున సీఈసీ 831/1000, హెచ్ఐసీ 899/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ సి.మహేష్, ఎం.రాకేష్ 389/470, బైపీసీ లైకా ఆషిన్ 431/455, సీఈసీ కె. మల్లమ్మ 409/500, హెచ్ఐసీ జి. వీరేష్ 393/500 మార్కులు ప్రథమ స్థానంలో నిలిచారు.అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మిడియట్ ఒకేషనల్ ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సులో ఫస్టియర్ 39 మంది, సెకండియర్ 19 మంది లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ షబానా



అజ్మీన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో హంస, బడేబీ 967/1000, ఫస్ట్ ఐశ్వరయ్య 485/500, శరణ్య 481/500. అమృత వర్షిణి 480 /500మార్కులు సాధించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పలువురు అభినందించారు

# అనకాపల్లి జిల్లాలో ఐఎఫ్ డబ్ల్యూజే నూతన యూనిట్ ప్రారంభం.

## -ప్రింట్ మీడియా కన్వీనర్ గా కర్రీ. శ్రీనివాస రావు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ గా రుద్రాచారి..!!

**అనకాపలి**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రభుత్వంతో సంప్రదించి, జర్నలిస్టుల హక్కులపై పోరాటం చేస్తామని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ మెంబర్, స్టేట్ ఇంచార్జ్ ఎన్. ఈశ్వరరావు ఈ సందర్భంగా అన్నారు,
ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు, కుమార్ దాబాలో బుధవారం జరిగిన ఐ ఎఫ్ డబ్ల్యూ జె పరిచయ సమావేశానికి, ఈశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు ,ఈ సందర్భంగా ఏర్పాటైన పరిచయ సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో 1950లో ప్రారంభమై, నేటికీ 73 ఏళ్లు నుండి ఐ ఎఫ్ డబ్ల్యూ జె జర్నలిస్టుల కోసం అనేక పోరాటాలు చేస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఐఫ్ డబ్ల్యూజే బలోపేతం చేయడానికి ఎన్ ఈశ్వరరావ్ ను నియమించి ఆంధ్రప్రదేశ్లో అన్ని జిల్లాలలో ఐఫ్ డబ్ల్యూజే యూనిట్లు విస్తరింప చేయాలని జాతీయ యూనియన్ ఐఫ్ డబ్ల్యూజే ముందున్న లక్ష్యం అని చెప్పారు, విశాఖపట్నం ఐఫ్ డబ్ల్యూజే సిటీ కన్వీనర్ అన్వేషణ దినపత్రిక నాయుడు మాట్లాడుతూ.. పాత్రికేయుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం ఐఫ్ డబ్ల్యూజే చేస్తుందని, అక్రిడేషన్ అయితేనేమి, జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ అయితేనేమి, అలాగే పాత్రికేయులకు హౌసింగ్, మరియు ఐఫ్ డబ్ల్యూజే పాత్రికేయ కుటుంబాలకు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సదుపాయం వంటి అనేక అంశాలను పాత్రికేయుల ముందు వివరించారు,



ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల కోసం రావలసిన సంక్షేమ సౌకర్యాలను ప్రభుత్వం నుండి రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు,అలాగే వివిధ కమిటీల్లో జర్నలిస్టులకు స్థానం కల్పిస్తామన్నారు, జర్నలిస్టుల పట్ల జరిగిన దాడిలను ఈశ్వరరావు ఖండించారు, ఐఫ్ డబ్ల్యూజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా విస్తరించి పాత్రికేయుల పక్షాన ఐఫ్ డబ్ల్యూజే ముందుండి పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు, అనకాపల్లి జిల్లాలో ఐఫ్ డబ్ల్యూజే బలోపేతం చేయడానికి ముందుకు వచ్చిన అన్వేషణ న్యూస్ శ్రీనివాస్, అలాగే.. వి 6 మీడియా రిపోర్టర్ రుద్ర పర్యవేక్షణలో ఇకనుండి జిల్లాలో ఐ ఎఫ్ డబ్ల్యూజే కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర నాయకులు ఎన్ ఈశ్వరరావ్ ఈ సందర్భంగా తెలియపరిచారు ఐఎఫ్ డబ్ల్యూ జె శ్రీకాకుళం ఇంచార్జ్ జయవర్ధన్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు ఈ సమావేశంలో, అన్వేషణ తెలుగు దినపత్రిక సీఈవో కె. ఏ. స్వామి నాయుడు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను వివరించారు




అనంతరం, జాతీయ కౌన్సిల్ మరియు ఏపీ స్టేట్ ఇంచార్జ్ ఈశ్వరరావు సమక్షంలో నూతనంగా ఎంపికైన అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులను ప్రకటించారు..అనకాపల్లి జిల్లా ఐఎఫ్ డబ్ల్యూ జె నూతన కార్యవర్గం ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ గా, మొల్లేటి రుద్రాచారి, ప్రింట్ మీడియా కన్వీనర్ గా .. కర్రీ. శ్రీనివాసరావు ( చిన దొడ్డి గల్లు), సకల నాగేశ్వరరావు, సబ్బి నాగేశ్వరరావు, బి. ధర్మయ్య లను ఏకగ్రీవంగా నియమించారు
ఇకపై, అనకాపల్లి జిల్లా ఐఎఫ్ డబ్ల్యూ జె. బాధ్యతలను కన్వీనర్ కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. నియమించినకమిటీ కన్వీనర్లకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టు ఐక్యత వర్ధిల్లాలి... వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాత్రికేయులకు ఐఫ్ డబ్ల్యూజే లో సభ్యత్వం తీసుకున్నారు, కోవెల. చందర్రావు (చోడవరం),
కె. రాజీవ్, కె. జనార్ధన్, కె. శ్రీనివాసరావు, ఎం. రుద్రాచారి, సకల నాగేశ్వరరావు, బి. ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

# టిడ్కో నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,
నియోజకవర్గ నిరు పేదల సొంతింటి కల శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ద్వారా సాకారమైంది.విద్యార్థునుల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఓ పండగ వాతావరణంలో వేల మంది శ్రీకాళహస్తి పట్టణ ప్రజల మధ్య నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నాన్న ప్రజా నాయకుడు బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి 2018 నవంబర్ 29న ఆన్లైన్ లక్కీ డిప్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసిన 1648 మంది లబ్ధిదారులకు ఈరోజు కూటమి నాయకులు,అధికారుల సమక్షంలో భారీ ఎత్తున టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించి,వారి చేతులకు ఇంటి తాళాలను అందజేశామని అన్నారు.నాడు నాన్న వేసిన పునాది.. నేడు వారి తనయుడిగా నా చేతుల మీదుగా పూర్తి కావడం,నాన్న ఆశయం నెరవేరడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని అన్నారు.నిరు పేదలందరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది.ఈ పవిత్రమైన జయంతి వేళ ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న చిరునవ్వే నాన్నకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ,రిషితరెడ్డి,కోలా ఆనంద్ కుమార్, కాసరం రమేష్,కంటా రమేష్ రంగినేని చెంచయ్య నాయుడు, మునిరాజునాయుడు, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, గోపి, పేట బాలాజీరెడ్డి,షాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు






# నా బిడ్డ ఆరోగ్యం- నా భాధ్యత

## - అంగన్ వాడి సెంటర్ లో 8వ జాతియ. పోషణ పక్షం ఉత్సవాలు

హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం లోని క్యాతనపల్లి-3 అంగన్ వాడి సెంటర్ లో 8వ జాతియ. పోషణ పక్షం ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం, అన్న ప్రాసన నిర్వహించడం జరిగింది. ప్రీ- స్కూల్ పిల్లలకు ఆటలపోటీలు నిరవహించి బహుమతులు. ఇవ్వడం జరిగింది. తల్లులకు వంటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు. ఇవ్వడం జరిగింది. పోషణ పక్షం ఉత్సవాలలో భాగంగా పిల్లలకు జంక్ పుడ్ మరియు .బయట జంక్ పుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనరోగ్యం పాలు ఆయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, బయట అమ్మే ప్యాకేజీ ఆహరాల వినియోగాన్ని తగ్గించి ఇంట్లో వండిన పోషక



విలువలున్న తాజా ఆహారాన్ని అందించడం గురించి స్థానికంగా లభించే చిరు దాన్యాలు, కురగాయలు, మరియు తాజ పండ్లను కుటుంబ ఆహరంలో అంతర్భాగం చేయడం. వలన పిల్లల ఆహరం గురించి వారి శారీరక మరియు మానిసిక ఎదుగుదలకు తోడ్పడటం గురించి వివరించడం జరిగింది. ఈ పోషణ అభియన్ జన చైతన్యం ద్వారా పోషణ లోపం లేని దేశాన్ని నిర్మించడంలో భాగస్వాములను చేయడం నా బిడ్డ ఆరోగ్యం- నా భాధ్యత అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ కౌడిగొని సాంబయ్య, ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్ సంధ్యరాణి, అంగన్ వాడి టీచర్లు యస్. కనకలక్ష్మి, కె. హేమలత, ఆర్పి. శెకుంతల, తదితరులు పాల్గొన్నారు.

# రబీ వరి సేకరణకు సిద్ధం కావాలి,

## - మిల్లర్లకు అదనపు కలెక్టర్ సూచనలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 15
రంగారెడ్డి జిల్లా, జిల్లాలో రాబోయే రబీ 2025-26 వరి సేకరణను సమర్ధవంతంగా నిర్వహించేందుకు మిల్లర్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా సివిల్ సప్లయ్ అధికారి, డీఎంసీఎస్ అధికారులు, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు జారీ చేశారు.రాబోయే



సీజన్లో వరి ధాన్యం నిల్వకు తగిన స్థలం కల్పించేందుకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే, విసి & ఎండి జారీ చేసిన సవరించిన ఒప్పందం ప్రకారం రబీ 2025-26 వరి ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కార్యకలాపాల కోసం సంబంధిత డిస్ట్రిక్ట్ మేనేజర్తో తక్షణమే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు.గత సీజన్లలో తిరిగి ఇవ్వాల్సిన పాత గోనె సంచులను ఎలాంటి ఆలస్యం లేకుండా గరిష్ట సంఖ్యలో డీఎంసీఎస్కు అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు. అలాగే, వరి సేకరణ కార్యకలాపాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు సివిల్ సప్లైస్ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.
జిల్లాలో వరి సేకరణను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బాటిల్స్ లో కానీ టిన్లలో పెట్రోల్ కొట్టొద్దు అనీ హెచ్చరించిన అధికారులు.....

**జంగారెడ్డిగూడెం**
జంగారెడ్డిగూడెం పట్టణంలో నిత్యం తప్పక వినియోగించే పెట్రోల్ బంకుల్లో వినియోగదారుడికి వంక యాజమాన్యాలు కల్పించాల్సిన సౌకర్యాలు ఏ బంకులోనూ భూతద్దం పెట్టి వెతికినా దొరకదు. పైగా ఈమధ్య బంకుల్లో బాటిల్ లో పెట్రోల్ నింపటానికి నిరాకరిస్తున్నారు కారణమేంటో తెలియదు క్వాంటిటీ బయట పడుతుందనా? యుద్ధం పేరుతో వినియోగదారులతో ఆటాడు కుంటున్న బంకు యాజమాన్యాలు సందు దొరికింది తడవుగా బంకు యాజమాన్యాలు వినియోగదారులను ఆటాడేసు కుంటున్నారు. వెళుతున్న బండి మార్గమధ్యంలో పెట్రోల్ లేక ఆగిపోతుంది వెంటనే ఆఫ్ లీటర్ బాటిల్ పట్టుకొని పెట్రోల్ బంక్ కు వెళ్తాడుబంకు యాజమాన్యాలు అధికారులు కొట్టొద్దు, అని వినియోగదారుడు చెప్పి నిరాకరించడం జరిగింది బండికి పెట్రోల్ కొడతాం కనీసం ఆఫ్ లీటర్ బాటిల్లో పెట్రోల్ నింపకపోతే ఆ వినియోగదారుడు ప్రయాణం ఎలా కొనసాగేది. అసలు యుద్ధం పేరు చెప్పి ఇంధనాన్ని విరివిగా స్టోర్ చేసుకుంటున్నారని నెపంతో ఏటువంటి నిబంధనలు పెట్రోల్ బంకుల్లో ఉంచారు అవి వివరించాలి బాటిల్స్ లో గాని టిన్నుల్లో గాని ఎన్ని లీటర్ల వరకు అనుమతించట్లేదు ఈ విషయమై అధికారులు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వినియోగదారులకు ప్రజలకు సంబంచిన అధికారులు బంకు యాజమాన్యాలకు సూచనలు ఇవ్వవలసిగా ప్రజలు కోరుతున్నారు.





# ప్రతి తల్లి బిడ్డకు సంపూర్ణ పోషణను అందించడమే పోషణ్ పక్వాడా లక్ష్యం

## పిల్లలను మొబైల్స్ కి మరియు జంక్ ఫుడ్ కి దూరంగా ఉంచాలి

## నేలటూరు అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం

**- ఐసిడిఎస్ కానగూడూరు సెక్టార్ సూపర్వైజర్ కళావతి**

దువ్వూరు ఏప్రిల్ 15(
రాష్ట్ర స్థాయి 8 వ పోషణ్ పక్వడ కార్యక్రమం మండల పరిధిలోని కానగూడూరు సెక్టార్ నేలటూరు అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ కళావతి ఆధ్వర్యంలో విజయవంతంగ నిర్హించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లి తండ్రులు, గర్భవతులు,బాలింతలకు జంక్ ఫుడ్ వినియోగం,మితి మీరిన ఉప్పు మరియు నూనె వాడకం వలన కలిగే ఆరోగ్య నష్టాలు పై సూపెర్వైసర్ కళావతి అవగాహన కల్పించబడింది.ప్రతి బిడ్డ 0నుండి 2 సంవత్సరాల లోపు 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకం అని ఈ దశ లో నే 80 శాతం మెదడు జరుగుతుంది అని కళావతి వివరించారు. చిన్నపిల్లలకు మొబైల్ స్క్రీన్ వినియోగం వలన కలిగే మానసిక శారీరక సమస్యలు చర్చించబడింది. పౌ ష్టికహారము ప్రాముఖ్యత పోషకాహారలోపం వలన పిల్లల ఎదుగుదల పై కలిగే దుష్ప్రభావాలు ఊబకాయం మధుమేహం ఏకాగ్రత లోపం వంటి అంశాలు పై అవగాహన కల్పించడం ఫుడ్ స్టాల్ ద్వారా మంచి ఆహారం మరియు జంకు ఫుడ్ మధ్య తేడాలు వివరించడం తో పాటు వీడియో ల ద్వారా అవగాహన కల్పించి పిల్లలు 0నుండి 2 సంవత్సరాల పిల్లలు 3 నుండి 6 సంవత్సరాల తల్లులు మరియు తండ్రులు తో కలిసి ఆహారం పై ఆటల రూపం లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మరియు ప్రతిజ్ఞ చేయించి సాంప్రదాయ మరియు స్థానిక ఆహారాల ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టారు రవీంద్రారెడ్డి, స్కూల్ టీచరు సుగుణ, అంగన్వాడీ కార్యకర్తలు అనంతలక్ష్మి,మాధవి,త్రివేణి పిల్లలు, బాలింతలు గర్భవతులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కమలకూరు గ్రామపంచాయతీలోని జలహారతి జల దారా కార్యక్రమం చేయడం జరిగింది

అట్లూరు ఏప్రిల్ 15 జల హారతి జల దీపము కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్గా అటెండ్ అయిన ఏపీ ఓ గారు నీటి సంఘం ప్రెసిడెంట్ ఉత్పత్తి శంకర్ రెడ్డి గారు మునివారిపల్లె కమలకురు సెక్రటరీ మేడం గారు , మన్యం వారి పల్లె గ్రామపంచాయతీ జల హారతి జల ధార స్పెషల్ ఆఫీసర్గా అటెండ్ అయిన కమలాకూరు వెటర్నరీ డాక్టర్ గారు ఈ కార్యక్రమం నాకు హాజరైనాడు కమలకూరు మన్యవారిపల్లి చెరువులు చిన్న చెరువు పెద్ద చెరువు లలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని మరియు తూములు రిపేరు చేయాలని చెరువు కింది పారుదల కాలువలు రిపేరు చేయాలని చెరువు కింది కాలువలు పారకానికి వీల్లేటట్లు కూడిక తీపియాలని రైతులు కోరడమైనది రెండు చెరువు కట్టల మీద జంగిల్ క్లియరెన్స్ చేపించవలెనని రైతులు కోరడమైనది మరియు కమలాకూరు గ్రామపంచాయతీలో సగిలేరుకు అడ్డంగా డ్యామ్ నిర్మించడం జరిగినది ఆ డ్యాము నుండి ఎత్తిపోతల పథకం ద్వారా చిన్నచెరువు పెద్ద చెరువుకు మీరు నింపవలెనని రైతులు కోరడమైనది ఈ విషయం తగు అధికారులు చర్యలు తీసుకుని మీరు నింపిన యెడల 500 ఎకరములు పైరు సాగు చేసుకోబడును అనావృష్టి వల్ల చెరువులకు నీళ్లు రాక 500 ఎకరాలు వీడుగా మారుతున్నవి ఈ విషయాన్ని గమనించి తగు అధికారులు తెలియజేసుకుని ఎత్తిపోతల పథకం ద్వారా మీరు నింపి మా కళ సద్వినియోగం చేయదురు




# చెత్త డంపింగ్‌ను అడ్డుకుంటే కఠిన చర్యలు

**- తహసీల్దార్ శ్రీనివాసులు**

తంబళ్లపల్లె ఏప్రిల్ 15 :తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రంలోని చెత్త డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం తంబళ్లపల్లె కార్యదర్శి శ్రీనివాస్ రావు తంబళ్లపల్లె కు చెందిన చెత్తను పరుసతోపు వద్ద ప్రభుత్వ భూమిలో చెత్త డంపింగ్ చేయడానికి కొందరు అడ్డుపడుతున్నారని పంచాయతీ సిబ్బందితో తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన తహసీల్దార్ చెత్తడంపింగ్ కు ఎవరు అడ్డుపడ రాదని అలా అడ్డుపడితే చర్యలు చేపట్టాలని వీఆర్వో నాగరాజుకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన 2027లో భాగంగా స్వీయ నమోదు అందుబాటులోకి వచ్చిందని ఈ అవకాశాన్ని ప్రత్యేక యాప్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 16 నుండి 30 వరకు 15 రోజులు పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. స్వీయ జనగణన కార్యక్రమం ద్వారా కచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తుందని ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయడానికి సహకరించాలన్నారు. ఆయన వెంట వీఆర్వో నాగరాజు, పంచాయతీ సిబ్బంది పద్మావతి, భాస్కర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పెద్దపీట వేయండి

తంబళ్లపల్లె ఏప్రిల్ 15 :మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పెద్దపీట వేయాలని తాసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. తంబళ్లపల్లె సమీపంలోని తనకంటి వారి పల్లెలో పారిశుధ్యంలో పెంచి చెత్త చెదారం పేరుకుపోయి పందులు, దోమల సంచారం పై ఫిర్యాదు రావడంతో వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత విఆర్ఓ నాగరాజును ఆదేశించారు. ఆయన వెంటనే గ్రామంలో పారిశుధ్యం చర్యలు చేపట్టడానికి పంచాయతీ అధికారులకు సూచనలు తోపాటు గ్రామస్తులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు.

## నేటి నుండి 30 వరకు జనగణనకు సంబంధించి స్వీయ గణనకు అవకాశం

**మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

దువ్వూరు ఏప్రిల్ 15(
భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెన్సస్ 2027 కు సంబంధించి నేటి నుండి అనగా 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేపట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని దువ్వూరు మండల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని మండల సెన్సస్ చార్జ్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ గణన అనగా ప్రజలే నేరుగా వారి యొక్క కుటుంబ సభ్యుల మరియు గృహ వసతుల వివరాలను నమోదు చేసుకొన వచ్చును అని దానికి సంబంధించి ఎస్ ఈ. సెన్సస్. జివో వి. ఇన్ వెబ్సైట్ నందు ప్రజలే స్వయంగా నమోదు చేసుకొని దానికి సంబంధించిన స్వీయ గణన గుర్తింపు నెంబర్ను సెన్సస్ గణన అధికారులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు స్వీయ గణన గుర్తింపు నెంబర్ను వారికి తెలియజేసిన యెడల సంబంధిత ఎన్యుమరేటర్లు వాటిని పరిశీలించి తమరి యొక్క వివరాలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకో వలసినదిగా తెలియజేశారు.






# కమలకూరు గ్రామపంచాయతీలోని జలహారతి జల దారా కార్యక్రమం చేయడం జరిగింది

అట్లూరు ఏప్రిల్ 15 జల హారతి జల , దార ,కార్యక్రమం స్పెషల ఆఫీసర్గా అటెండ్ అయిన ఏపీ ఓ గారు నీటి సంఘం ప్రెసిడెంట్ ఉత్పత్తి శంకర్ రెడ్డి గారు మన్యం వారిపల్లె కమలకురు సెక్రటరీ మేడం గారు , మన్యం వారి పల్లె గ్రామపంచాయతీ జల హారతి జల ధార స్పెషల్ ఆఫీసర్గా అటెండ్ అయిన కమలాకూరు వెటర్నరీ డాక్టర్ గారు ఈ కార్యక్రమం నాకు హాజరైనాడు కమలకూరు మన్యవారిపల్లి చెరువులు చిన్న చెరువు పెద్ద చెరువు లలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని మరియు తూములు రిపేరు చేయాలని చెరువు కింది పారుదల కాలువలు రిపేరు చేయాలని చెరువు కింది కాలువలు పారకానికి వీల్లేటట్లు కూడిక తీపియాలని రైతులు కోరడమైనది రెండు చెరువు కట్టల మీద జంగిల్ క్లియరెన్స్ చేపించవలెనని రైతులు కోరడమైనది మరియు కమలాకూరు గ్రామపంచాయతీలో సగిలేరుకు అడ్డంగా డ్యామ్ నిర్మించడం జరిగినది ఆ డ్యాము నుండి ఎత్తిపోతల పథకం ద్వారా చిన్నచెరువు పెద్ద చెరువుకు మీరు నింపవలెనని రైతులు కోరడమైనది ఈ విషయం తగు అధికారులు చర్యలు తీసుకుని నీరు నింపిన యెడల 500 ఎకరములు పైరు సాగు చేసుకోబడును అనావృష్టి వల్ల చెరువులకు నీళ్లు రాక 500 ఎకరాలు , బి డు భూములుగామారుతున్నవి ఈ విషయాన్ని గమనించి తగు అధికారులు తెలుసు కుని ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపి మా జలకళ సద్వినియోగం చేయదురు

# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం ఎస్పి డా. అజిత వేజెండ్ల కఠిన చర్యలు

నెల్లూరు ఏప్రిల్ 15:
జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల, ఐపీస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరింత ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు ప్రధాన రహదారులు, కూడళ్లలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో నగరం, శివారు ప్రాంతాల్లో విస్తృతంగా పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతున్నారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తూ ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నారు

# అంబేద్కర్ జన్మదిన సందర్భంగా అన్నదానం

తంబళ్లపల్లె ఏప్రిల్ 15 : రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షుడు సలాది రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఐటిఐ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని దళిత, బహుజన, పీడిత వర్గాల సంక్షేమ దీన జనోద్ధరుడని కొనియాడారు. అనంతరం రాజశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర, ఐటిఐ ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజులఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు లైన్మెన్ శంకర, సిబ్బంది, ఐటిఐ విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ కావడంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం




పోరుమామిళ్ల, ఏప్రిల్ 15 మండలంలోని చిన్నాయపల్లె గ్రామానికి చెందిన బాబు అనే విద్యార్థి ఇంటర్ ఫెయిల్ అయిన బాధలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విష ప్రభావం ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాలని వైద్యులు సూచించారు.

